బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తాండూరు మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి, స్నేహితుడు సఫీఖాన్‌లు కలిశారు. భవిష్యత్‌లో చేపట్టే కార్యాచరణతో పాటు పార్టీ అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు.

– తాండూరు, సెప్టెంబర్ 18

27న జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంతరావు

వికారాబాద్, సెప్టెంబర్ 18 : జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు, జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఈ నెల 27న ఉదయం 10 గంటల నుంచి హరిత రిసార్ట్స్ అనంతగిరిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంతరావు బుధవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఉత్సాహవంతులైన యువతీయువకులు 15 నుంచి 29 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. జానపద బృందం నృత్యం, గీతం, జానపద సోలో వ్యక్తిగత (నృత్య గీతం), కథ రచన, పెయింటింగ్, డిక్లమేషన్, కవి త్వం, హస్తకళ, వస్త్రకళ , వ్యవసాయ ఉత్పత్తులు, తదితర వాటిపై నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అంశా ల్లో పాల్గొనదలచినవారు .. పేర్లను యువజన , క్రీడల శాఖ అధికారి కార్యాలయానికి, వాట్సాప్ , ఈమెయిల్ ద్వా రా తెలుపాలన్నారు. వాట్సాప్ నంబర్.9676638201, ఈ మెయిల్ dysovikarabad@gmail.com ను సంప్రదించాలని సూచించారు.

28న తుది ఓటరు జాబితా విడుదల

అభ్యంతరాలపై 21వరకు దరఖాస్తుల స్వీకరణ.. ఓటర్ల ముసాయిదా జాబితా తయారీ కోసం సహకారం అందించాలి

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, లింగ్యా నాయక్

రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

రాజకీయ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

రంగారెడ్డి, సెప్టెంబరు 18(నమస్తే తెలంగాణ) :గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరా లు ఉంటే తెలపాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నా రు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబి తాను ఈ నెల 13న ప్రచురించడం జరిగిందని, దీనిపై అభ్యంతరాలు ఉం టే ఈ నెల 21 వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 19న మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వ హించడం జరుగుతుందని, ఇందులోనే తమ అభ్యంతరాలను అంద జే యవచ్చన్నారు. ఈ నెల 26న అభ్యంతరాలను డిస్పోజ్ చేసి 28న తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో నివ సించనివారి పేర్లు, వివాహం చేసుకుని వెళ్లినవారి పేర్లు, చనిపోయినవారి పేర్లను తొలగించాలని, ఒకే కుటుంబంలో ఉండే వారి పేర్లను ఒకే వార్డు లో ఉండేలా జాబితా తయారు చేయాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధు లు కోరారని తెలిపారు.

ఇంటింటి సర్వే ..

జిల్లాలోని గ్రామ పంచాయతీలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, రాజకీయ పార్టీలు సూచించిన అంశాలను పరిగనలోకి తీసుకొని ఫైనల్ ఓ టర్ జాబితా తయారు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, బీజేపీ నుంచి జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు ప్రతాప్, దొండ రమణారెడ్డి, బీఆర్ఎస్ నుంచి నిట్టూ జగదీశ్, సీపీఎం నుంచి పగడాల యాదయ్య, సామేల్ పాల్గొనారు.

వికారాబాద్, సెప్టెంబర్ 18 : ఓటర్ల ముసా యిదా జాబితా తయారీ కోసం రాజకీయ పార్టీల ప్రతి నిధులు తమ సహకారం అందించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్ కోరారు. బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్‌తో కలిసి ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ముసాయిదా జాబితాపై సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .. గ్రామ పంచాయతీ ఓటర్ల ముసా యిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలుపాల న్నారు. గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబి తాను ఈ నెల 13న ప్రచురించామని, ఓటర్ ముసా యిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 వర కు స్వీకరించడం జరుగుతుందన్నారు. ముసా యిదా ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు, అదే విధంగా ఏమైనా మా ర్పులు, చేర్పులు ఉంటే జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తగు సూచ నలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ నెల 19న జరిగే మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమా వేశంలో తమ అభ్యంతరాలు, సూచనలు అందజేయ వచ్చని సూచించారు. ఈ నెల 26న అభ్యంతరాలు, సూచనలను పరిగనలోనికి తీసుకొని, 28న చివరి ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలి పారు. గ్రామాల్లో నివసించని వారి పేర్లు, వివాహం చేసుకొని వెళ్లిన వారి పేర్లు, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని పార్టీల ప్రతినిధులు కోరడం జరిగిం దన్నారు. అందుకు అదనపు కలెక్టర్ జిల్లాలోని గ్రామ పం చాయతీల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నా మని, మీరు సూచించిన అంశా లను పరిగనలోకి తీసుకొని తుది ఓటర్ జాబితా తయారు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి డీపీఓ సంధ్యారాణి, వివిధ రాజకీయ ప్రతినిధులు మహిపాల్, ప్రసాద్, రాజేందర్ రెడ్డి, మల్లేశం, రాజేందర్ లు పాల్గొన్నారు.

మార్పులు, చేర్పులు ఉంటే సవరించుకోండి

కొడంగల్ : ఓటరుజాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే.. వాటిని సవరించుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు. బుధ వారం తాసీల్దార్ కార్యాలయంలో ఆల్ పార్టీ నాయకు లతో సమావేశం నిర్వహించా రు. అలాగే.. మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో తాసీల్దార్ విజయ్‌కుమార్ తోపాటు ఆయన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితాను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పట్టణంలోని వడ్డెరగల్లీలో పర్యటించి.. ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఆ వార్డు బీఎల్‌వో ఆనంద మ్మను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని, ఎటువంటి తప్పులు లేని ఓటరు జాబితాను ఏర్పాటుచేసే దిశగా బీఎల్‌వోలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో వివిధ పార్టీల నాయకులు , అధికారులు పాల్గొన్నారు.



షాద్‌నగర్ పట్టణంలో డబుల్ బెడ్రూం నివాసాలలో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ శశాంక్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

త్వరలో అర్హులకు 'డబుల్' ఇండ్లు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్..

షాద్‌నగర్ పట్టణంలో, కొత్తూరు మున్సిపాలిటీలో, నందిగామ మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పరిశీలన

షాద్‌నగర్/కొత్తూరు/నందిగామ, సెప్టెంబర్ 18: డబుల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేసి అర్హత కలిగిన లబ్ధిదారులకు త్వర లోనే అందజేస్తామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్‌తో కలిసి కలెక్టర్ ..షాద్‌నగర్ పట్ట ణంలో, కొత్తూరు మున్సిపాలిటీలోని మున్సి పల్ కార్యాలయం వద్ద , నందిగామ మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూం ఇండ్లలో ఇప్పటికీ పలు నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మరో మారు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి లబ్ధిదారుల జాబితా, ఎంపిక, ని వాసాల అప్పగింత వంటి అంశాలపై చర్చిస్తా మని వివరించారు. త్వరలోనే అర్హత కలిగిన వారికి నివాసాలను అప్పగించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నందిగామ మండ ల కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. కొత్తూరులో నూత నంగా పాతహైవేపై నిర్మిస్తున్న సీసీ రోడ్డును కలెక్టర్‌కు చూపించారు. గతంలో రోడ్డులేక ప్రజలు ఇబ్బందుల పడ్డారని, ఈ రోడ్డు పను లు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తా మని ఎమ్మెల్యే అన్నారు. షాద్‌నగర్ పట్టణం లో జరిగిన కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సి పల్ చైర్మన్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఆర్డీఓ వెంకటమాధవరావు, తాసీ ల్దార్ పార్థసారథి, కొత్తూరు మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, తాసీల్దార్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ వైర్‌పర్సన్ లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, బీఆ ర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యా దవ్, రాజేందర్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్య క్షుడు హరినాథ్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్ ,నందిగామ మండలం కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తాసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో సుమతి, ఆర్ఐ శ్రీనివాస్‌గౌడ్, వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

రోగులతో మాట్లాడుతున్న వికారాబాద్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

రోగులకు సరైన సేవలు అందించకుంటే చర్యలు

జిల్లా సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

తాండూరు, సెప్టెంబర్ 18: సర్కార్ దవాఖానలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వికా రాబాద్ జిల్లా సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ సూచిం చారు. బుధవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో నేరుగా మాట్లాడి సమస్యలతో పాటు వైద్యు లు ఏవిధంగా సేవలు అందిస్తున్నారని తెలు సుకు న్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ .. వైద్య సేవల్లో నిర్లక్ష్యం తగదన్నారు. రోగులకు సరైన సేవలు అందించకుంటే చర్యలు తప్పవన్నారు. అదే విధంగా వైద్యకళాశాలను పరిశీలించి వసతులపై ఆరా తీశారు. ఎక్కడ సమస్యలు ఉన్నా నేరుగా తమదృష్టికి తీసుకురావాలని సూ చించారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి శంకర్, తాసీల్దార్ తారాసింగ్, వైద్యులు అనంద్‌గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నిమ్స్ వైద్యులకు ఐసీఎంఆర్ గుర్తింపు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 18 : కొవిడ్ సమయంలో మూడేండ్ల పాటు శ్రమించి వైద్య సేవ లందించిన నిమ్స్ వైద్యులకు ప్రత్యేక గుర్తింపు దక్కింది. వైద్యుల సేవలను గుర్తిస్తూ ఐసీఎం ఆర్ ప్రశంసా పత్రాలను అందజేసింది. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో జనరల్ మెడి సిన్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ నవాల్ చంద్ర, ప్రొఫెసర్ వైఎస్ఎన్ రాజు, ప్రొఫెసర్ సుబ్బ లక్ష్మి, జమునా హుస్సేన్, మైక్రోబయాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఉమాబాల, ప్రొఫె సర్ తేజా, పద్మజా, ఎంవీఎల్ఎన్ రామ్మోహన్ ఉన్నారు.

ఫార్మా విలేజ్‌కి వ్యతిరేకంగా హకీంపేట చౌరస్తాలో చేపట్టిన దీక్షలో రైతులు

ఫార్మా రద్దయ్యే వరకు పోరాటం

బీఆర్ఎస్ దుద్యాల మండల యూత్ అధ్యక్షుడు సురేశ్‌రాజ్

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 18 : దుద్యాల మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేయతల పెట్టిన ఫార్మా విలేజ్‌ను రద్దు చేసే వరకు రైతు ల పోరాటం ఆగదని మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సురేశ్‌రాజ్ అన్నారు. ఫార్మాకు వ్యతిరేకంగా మండలంలోని హకీం పేట చౌరస్తాలో రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం ఏడవ రోజుకు చేరుకున్న ది. రైతుల దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. సురేశ్ మాట్లాడుతూ.. పచ్చని పొలాల్లో ఫార్మా ఏర్పాటు చేస్తే రైతుల బతుకులు నాశ నమై.. కూలీలుగా మారుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత రైతుల ఆవేదనను అర్థం చేసుకుని ప్రభుత్వం ఫార్మా ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సురేశ్ డిమాండ్ చేశారు. దీక్షలో లగచెర్ల మాజీ సర్పంచ్ బసప్ప, రమేశ్, పాండు నాయక్, కృష్ణ, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు

నేడు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం : ఆటోయూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారయ్య

సిటీబ్యూరో, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ అధి కారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణలో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ టీయూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బాగ్ లింగంపల్లి బీఆర్‌టీయూ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఆటో జేఏసీ సమా వేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఏఐటీ యూసీ, బీఆర్‌టీయూ, సీఐటీయూ, ఐఎఫ్ టీయూ, యూటీఏడబ్ల్యూ, ఐఎఫ్‌టీయూ, టీపీడీఎస్, సిటీ ఆటో ఓనర్స్ అసోసియేషన్స్ తదితర సంఘాలు పాల్గొంటాయని పేర్కొ న్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేర్చలేదని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై చర్చించి ఉద్యమం దిశగా అడుగులు వేస్తామని హెచ్చరిం చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి ఆటో డ్రైవర్ల సమస్యలు తీసుకె ళ్లినా పట్టించుకోవడం లేదని వాపోయారు. రాష్ట్రంలో 50 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు స్కీంతో గిరాకీ లేక ఆటో డ్రైవర్లు రోడ్డున పడుతున్నారని తెలి పారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవా లని కోరారు.

జీరో కర్బన ఉద్గారాలు లక్ష్యంగా పరిశోధనలు సాగాలి

సిటీబ్యూరో, సెప్టెంబర్ 18(నమస్తే తెలంగాణ): వాతావరణంలో జీరో కర్బన ఉద్గా రాలు లక్ష్యంగా పరిశోధనలు సాగాలని, రసా యన రంగంలో అధునాతన సాంకేతికత సా యంతో కర్బన ఉద్గారాలను నిలువరించేలా అధ్యయనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పలు వురు వక్తలు అన్నారు. ఐఐసీటీ వేదికగా క్యాటలిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, సీవో2 ఇండియా నెట్‌వర్క్, ఐఐసీటీ ఆధ్వర్యంలో ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ సస్టైనబులిటీ(సీఈఎస్ఎస్-2024) పేరిట జాతీయ సద స్సు బుధవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా పలు పరిశోధన, విద్యాసంస్థల నిపుణులు పాల్గొన్నారు. ప్రధాన వక్తగా సీఎ స్ఐఆర్-సీఎస్ఎంసీఆర్ఐ డైరెక్టర్ డా. ఎస్ కన్నన్ మాట్లాడుతూ.. పర్యావరణం ఎదు ర్కొంటున్న ఎన్నో సవాళ్లకు సీఎస్ఐ ప్రతిరూ పంగా నిలుస్తుందన్నారు. 2070 నాటికి జీరో ఎమిషన్ లక్ష్యాన్ని చేరుకునేలా ప్రతి ఒ క్క కెమికల్ నిపుణులు కృషి చేయాలన్నారు. ఐఐసీటీ డైరెక్టర్ డా. శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ వినూత్న ఆలోచనలను పంచుకోవ డంలో, పరస్పర భాగస్వామ్య పరిశోధనలను ప్రోత్సహించడంలో ఈ సదస్సు దోహదపడు తుందన్నారు. కార్యక్రమంలో ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్ డా. లింగయ్య, టీఐఎఫ్ఆర్ ముంబై కి చెందిన ప్రొ.వివేక్ పాలిశెట్టివార్, ముఖ్య అతిథులు గా రిఫైనరీ డైరెక్టర్ ఎంఎస్ భార తన్, సీఎస్ఐఆర్ ల్యాబ్స్, ఐఐటీలు, ఐఐ ఎస్సీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీఎల్, ఎంఆర్‌పీఎల్, హెచ్‌పీ వంటి పబ్లిక్ సెక్టార్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

రేపటి నుంచి యూపీఎస్సీ

సివిల్స్ పరీక్షలు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ) : యూపీఎస్సీ సివిల్ సర్వీస్ మెయిన్ పరీక్షలు ఈనెల 20, 21, 22, 28, 29న రెండు సెషన్‌లలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 5:30 వరకు నిర్వహించను న్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట చారి తెలిపారు. సంబంధిత అధికారు లతో బుధవారం కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభ్య ర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని సూచించారు. హైద రాబాద్‌లో 6 సబ్ సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. 708 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. యూపీఎస్సీ ఇన్సెక్టింగ్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్లు, లైన్ డిపార్ట్‌మెంట్ పోలీస్, పోస్టల్, ఎలక్ట్రిసిటీ అధికారులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డ్స్ దరఖాస్తు గడువు పొడిగింపు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ) : ఇన్‌స్పైర్ అవార్డ్స్ దరఖాస్తు గడువు పొడిగించి నట్లు హైదరాబాద్ విద్యాశాఖాధికారి రోహిణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 15వరకు దర ఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి పాఠశాల నుంచి కనీసం ఐదు అద్భుత ఆలోచనలతో ప్రాజెక్ట్స్ రా వాలని సూచించారు. దరఖాస్తుకు inspireawards-dst.gov.in లో చేసుకోవచ్చని పేర్కొన్నారు. గూగుల్ ప్లేస్టోర్‌లోని ఇన్‌స్పైర్ మానక్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలి పారు. సమాచారం కోసం 7799171277 నంబర్‌ను సంప్ర దించాలని కోరారు.

హెచ్ఎండీఏ లేక్స్ ఓఎస్డీని తొలగించండి

సిటీబ్యూరో, సెప్టెంబర్ 18(న మస్తే తెలంగాణ) : పదవీ విరమణ పొంది, కాంట్రాక్ట్ అధికారిగా హెచ్ ఎండీఏ లేక్స్ ఓఎస్డీగా కొనసాగు తున్న కృష్ణారావును తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డికి లుబ్నా సార్వత్ ఫిర్యాదు చేశారు. అతడిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని, హెచ్ఎం డీఏ పరిధిలో చెరువులు, కుంటల నిర్వీర్యానికి ప్రధాన కారకుడంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు.

అనుమతి లేకుంటే సీజ్

జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ జీవరాజ్.. చౌడాపూర్‌లో గుర్తింపులేని ప్రైవేట్ క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు సీజ్

చౌడాపూర్‌లో క్లినిక్‌ను సీజ్ చేస్తున్న జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ జీవరాజ్

డయాగ్నోస్టిక్ సెంటర్‌ను సీజ్ చేస్తున్న జిల్లా అధికారులు

కులకచర్ల, సెప్టెంబర్ 18: అనుమతి లేనిదే క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు నడిపితే చర్యలు తీసుకుంటామని జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ జీవరాజ్ అన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ పాల్వన్‌కుమార్ ఆదేశాలమేరకు బుధవారం చౌడాపూర్ మండల కేంద్రంలో అనుమతి లేని క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతి లేకుండా క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. అనుమతి లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న క్లినిక్‌ల నిర్వాహకు లపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనుమతి ఉంటేనే నిర్వ హించాలని సూచించారు. చౌడాపూర్‌లో సీజ్ చేసిన వాటిలో ఎనిమిది డయాగ్నోస్టిక్ సెంటర్, మధిహా డయాగ్నోస్టిక్ సెంటర్, మధిహా క్లినిక్, రాజ్యలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, షిఫ క్లినిక్‌లను సీజ్ చేశారు. ఈ కార్య క్రమంలో డీఈఓఎం శ్రీనివాస్, కులకచర్ల మండల వైద్యాధికారి డాక్టర్ వాజిహుద్దీన్, సీహెచ్‌వో సిరాజుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి లేనిదే క్లినిక్‌లు నడపవద్దు..

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

అనుమతి లేనిదే క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్‌లు నడపడం పద్ధతి కాదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం చౌడా పూర్ మండల కేంద్రంలో జిల్లా వైద్యాధికారులు అనుమతి లేని క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లను సీజ్ చేయగా బాధితులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సీజ్‌చేసిన క్లినిక్‌లను తెరిపించేలా చూడా లని కోరగా ఆయన స్పందిస్తూ అనుమతి లేకుండా క్లినిక్‌లు నడపడం పద్ధతి కాదని అన్నారు. అన్ని రకాల అ నుమతులతోనే క్లినిక్‌లు, డయా గ్నోస్టిక్ సెంటర్లను నిర్వహిం చాలని అన్నారు. అర్హులైన వైద్యులే వైద్యం అందించాలని అన్నారు. ఈ విషయాన్ని అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని, మరోసారి ఈ విధంగా చేయడం సరికాదని అన్నారు.

మెడికల్ కాలేజీలకు డీమ్డ్ వర్సిటీ హోదా నిలిపివేయాలి

సిటీబ్యూరో, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): మెడికల్, డెంటల్ కాలేజీలకు డీమ్డ్ యూనివ ర్సిటీ హోదాను తక్షణమే రద్దు చేయా లని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామిగౌడ్ బుధవారం సచివాల యంలో ఆరోగ్య శాఖ మంత్రి దామో దర రాజ నర్సింహను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న డీమ్డ్ యూని వర్సిటీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగుల రిజర్వేషన్లను అమలు చేయకుండా కేవలం ధనవం తుల పిల్లలకు మాత్రమే మెడికల్ ఉన్నత విద్యను అందే విధంగా విచ్చ లవిడిగా దోపిడీకి పాల్పడే అవకాశం ఉందని చెప్పారు. వినోద్, బాల రాజు, మహేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రల సమ్మె సైరన్

- అరకొర జీతాలతో అవస్థలు
- పట్టించుకోని సీఎం, ఆరోగ్య మంత్రి
- దుర్భర స్థితిలో జీవితాలు
- ఆందోళన బాటలో సిబ్బంది



జూబ్లీహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిబ్బంది

జూబ్లీహిల్స్,సెప్టెంబర్18: అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఆరోగ్య మిత్రలు సమ్మెబాట పట్టారు. ఆపదలో ఉన్న లక్షల మంది గుండె చప్పుడుగా మారిన ఆరోగ్యశ్రీ ఉద్యోగుల వేతనాల వెతలు పట్టించుకునేవారే లేకపోవడంతో ఆందోళన చేస్తున్నారు. తెలం గాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీతో పాటు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్), జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ (జెహెచ్ఎస్), ఆయు ష్మాన్ భారత్ తదితర పథకాలను ప్రభుత్వ.. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో సమర్థవంతంగా అమ లుచేయడంలో వీరు కీలకపాత్ర పోషిస్తు న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంబీఏ, పీజీ, డిగ్రీ అర్హతతో కూడిన సుమారు 900 మందికిపైగా ఉద్యోగులు ఈ సేవలందిస్తున్నారు. 17 ఏండ్లుగా విధులు నిర్వరిస్తున్న వీరిని ఎవరూ పట్టించుకోవడం లేదు. 24 గంటలు రోగులకు అందుబాటులో ఉంటున్న ఈ ఉద్యోగులకు నేటికీ నాటి వేతనాలే దిక్కవడంతో దుర్భర స్థితిలో బతుకులు వెళ్లదీస్తున్నారు. ఈ నేప థ్యంలో ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రితో పాటు ఇతర మంత్రులకు, వైద్యా రోగ్యశాఖ ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోవడంతో సమ్మెకు వెళ్లక తప్పడంలేదని ఆరోగ్య మిత్ర సిబ్బంది పేర్కొంటున్నారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్‌లోని ఆరో